అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
సోమవారం 20, జనవరి 2024 | సంపుటి :02 | సంచిక :294 | పేజీలు :06

## కింగ్‌ఫిషర్ ఈజ్ బ్యాక్



- కేఎఫ్ బీర్ల సరఫరా యథాతథం
- సర్కార్‌తో చర్చలు సఫలం
- వెల్లడించిన యునైటెడ్ బ్రేవరీస్ లిమిటెడ్

06

## కేటీఆర్ నల్లగొండ పర్యటన రద్దు



- రైతు మహాధర్నాకు అనుమతి నిరాకరణ
- పోలీసుల అనుమతి విషయంలో జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు

06

# రూపాలపల్లిలో ఆమ్దాని రుబాబు!

- స్వప్రయోజనాలే లక్ష్యంగా అక్రమాలకు రైట్ రైట్
- సర్కారు ఖజానాకు భారీగా చిల్లు పెడుతున్న వైనం
- తాజాగా ఆఫీసులో పని (ఫైల్) రేట్లు అమాంతం పెంపు
- కిక్కు ఉండాలంటే మరెక్కడా లేని రీతిలో ఉండాలనేలా వసూళ్లు
- ఏసీబీకి సవాల్ విసిరేలా రవాణా శాఖలోని ఆయన తీరు

02

### తన రూటే సెప'రేట్' గా కలెక్షన్స్ విధానాల అమలు



ఆయన రూటే సెప'రేట్'. అక్రమార్జనలో తన ప్రత్యేకత చాటుతున్నారు. తన దారి రహదారి అనే రీతిలో కరప్షన్ లో తనదైన ముద్ర వేస్తున్నారు. స్వప్రయోజనాల కోసం మాఫియాలకు రక్షణ కవచంగా నిలుస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. పనిలో కిక్కు ఉండాలంటే మరెక్కడా ఇతరులెవరు చేయని రీతిలో తన కలెక్షన్ ఉండేలా వ్యవహరిస్తున్నారు. ఎలా చేస్తున్నామనేది కాదు అ'దనం'గా ఎంత కూడబెడుతున్నానేదే ముఖ్యమనే తరహాలో ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో స్వప్రయోజనాల కోసం అక్రమాలకు రైట్ చెపుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఆయన తాజాగా తన వసూళ్లకు మరింత పదును పెట్టారు. ప్రభుత్వం ఒకవైపు రోడ్డు భద్రత మాసోత్సవాలు చేపట్టగా ఈయన గారు ఆఫీసులో డెయిలీ అక్రమ కలెక్షన్లను అమాంతం పెంచేశారు. గతంలో అమలైన పని (ఫైల్) రేట్లను ఏకంగా 55 నుంచి 80 శాతం వరకు పెంచి అమలు చేస్తున్నారు. తగ్గేదెలే అనేలా మరెక్కడా లేని విధంగా తను పనిచేస్తున్న ఆఫీసులో ఫైల్ రేట్లను భారీగా పెంచి వాహనదారుల జేబులను లూటీ చేస్తున్నారు. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కు సవాల్ విసిరేలా ఆమ్దాని కలెక్షన్స్ సాగిస్తుండటం సర్వత్రా చర్చనీయాంశమైంది. రూపాలపల్లిగా ప్రచారంలో ఉన్న ఓ జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయంలో నెలకొన్న పరిస్థితి ఇది.

–అక్షరదర్బార్, వరంగల్

## కేలాడీ దంపతుల అరెస్టు

- ఆర్టీసీ బస్సుల్లో వరుస చోరీలు
- మహిళల నుంచి బంగారు ఆభరణాలు అపహరణ
- సులువుగా డబ్బు సంపాదించేందుకు అడ్డదారి
- హన్మకొండ పీఎస్ పరిధిలో కేసులు
- దొంగిలించిన సొత్తు అమ్మే క్రమంలో పట్టుబడిన వైనం
- భార్యాభర్తలను అరెస్టుచేసిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి

06




## క్వార్టర్లపై ప్రత్యేక బృందం

- ఏర్పాటుకుసింగరేణి యజమాన్యం నిర్ణయం
- ప్రతి బ్లాక్ లో రెండు నుంచి ఆరు వరకు క్వార్టర్లను అద్దెకిచ్చిన సింగరేణి ఉద్యోగులు
- అద్దెకిచ్చిన ముగ్గురు సింగరేణి ఉద్యోగులకు యాజమాన్యం నోటీసులు
- తాళాలతో క్వార్టర్లు దర్శనమిస్తున్న వైనం
- బదిలీ అయి మూడు నెలలైనా ఖాళీ చేయని ఓ జీఎం
- ఫ్యామిలీ ఇక్కడ ఉండకున్నా ఖాళీ చేయని జీఎం
- సింగరేణి అతిథి గృహంలో ఉంటున్న ప్రస్తుత జీఎం
- 'అక్షరదర్బార్' ఎఫెక్ట్

04

## రేగులగూడెంలో అక్రమ నిర్మాణాల లొల్లి

- ఆఫీసర్స్ వర్సెస్ అక్రమ నిర్మాణదారులు
- అధికారులే కట్టుకోమని అడ్డుకుంటున్న వైనం

05

- సంబంధిత అధికారుల తీరుపై ఆరోపణలు
- ఇది వారికి అల'వాటే'నంటున్న ప్రజలు
- మండలంలో జోరుగా కొనసాగుతున్న నిర్మాణాల దందా



సోమవారం
20.01.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# రూపాలపల్లిలో ఆమ్దాని రుబాబు!



- తన రూటే సెప'రేట్' గా కలెక్షన్స్ విధానాల అమలు
- స్వప్రయోజనాలే లక్ష్యంగా అక్రమాలకు రైట్ రైట్
- సర్కారు ఖజానాకు భారీగా చిల్లు పెడుతున్న వైనం
- తాజాగా ఆఫీసులో పని (ఫైల్) రేట్లు అమాంతం పెంపు
- కిక్కు ఉండాలంటే మరెక్కడా లేని రీతిలో ఉండాలనేలా వసూళ్లు
- ఏసీబీకి సవాల్ విసిరేలా రవాణా శాఖలోని ఆయన తీరు


అక్షరదర్బార్, వరంగల్ : ఆయన రూటే సెప'రేట్'. అక్రమార్జనలో తన ప్రత్యేకత చాటుతున్నారు. తన దారి రహదారి అనే రీతిలో కరప్షన్ లో తనదైన ముద్ర వేస్తున్నారు. స్వప్రయోజనాల కోసం మాఫియాలకు రక్షణ కవచంగా నిలుస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. పనిలో కిక్కు ఉండాలంటే మరెక్కడా ఇతరులెవరు చేయని రీతిలో తన కలెక్షన్ ఉండేలా వ్యవహరిస్తున్నారు. ఎలా చేస్తున్నామనేది కాదు అ'దనం'గా ఎంత కూడబెడుతున్నానేదే ముఖ్యమనే తరహాలో ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో స్వప్రయోజనాల కోసం అక్రమాలకు రైట్ చెపుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఆయన తాజాగా తన వసూళ్లకు మరింత పదును పెట్టారు. ప్రభుత్వం ఒకవైపు రోడ్డు భద్రత మాసోత్సవాలు చేపట్టగా ఈయన గారు ఆఫీసులో డెయిలీ అక్రమ కలెక్షన్లను అమాంతం పెంచేశారు. గతంలో అమలైన పని (ఫైల్) రేట్లను ఏకంగా 55 నుంచి 80 శాతం వరకు పెంచి అమలు చేస్తున్నారు. తగ్గేదెలే అనేలా మరెక్కడా లేని విధంగా తను పనిచేస్తున్న ఆఫీసులో ఫైల్ రేట్లను భారీగా పెంచి వాహనదారుల జేబులను లూటీ చేస్తున్నారు. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కు సవాల్ విసిరేలా ఆమ్దాని కలెక్షన్స్ సాగిస్తుండటం సర్వత్రా చర్చనీయాంశమైంది. రూపాలపల్లిగా ప్రచారంలో ఉన్న ఓ జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయంలో నెలకొన్న పరిస్థితి ఇది.

## - పని ఫైల్ రేట్ల పెంపు

ఈ రవాణా శాఖ ఆఫీసులో ప్రభుత్వ నిబంధనలు అమలు కావడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ ప్రైవేట్ వ్యక్తులదే హవా నడుస్తుంది. లైసెన్స్, ఫిట్నెస్, వాహన రిజిస్ట్రేషన్ వంటివి ఏమీ కావాలన్నా వాహనదారులు ఏజెంట్లను సంప్రదించాల్సిన పరిస్థితి కొనసాగుతుంది. ఇందుకోసం పనికో రేటు పక్కాగా అమలవుతుంది. ఈ మేరకు వాహనదారుల నుంచి ఏజెంట్లు వసూలు చేస్తున్న ఫిక్స్ డ్ రేటు అమౌంట్ ఫైల్స్ రూపంలో అధికారి అసిస్టెంట్ కు అందుతున్నట్లు సమాచారం. అయితే నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని ఈ నెల ఒకటి నుంచి ఇక్కడ గతంలో ఉన్న పని (ఫైల్) రేట్లను అధికారి పెంచినట్లు తెలిసింది. ఈ నెలలో ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించాలని, ఇందుకు రవాణా శాఖ ముందుండాలని ప్రభుత్వం ప్రకటించి మాసోత్సవాలను నిర్వహిస్తున్న సమయంలోనే ఇక్కడ ఫైల్స్ రేట్లు పెరగటం గమనార్హం.

## - పెరిగిన రేట్లు ఇవే!

ఉదాహరణకు వాహన రిజిస్ట్రేషన్లకు ఇక్కడ అక్రమ వసూళ్లను పరిశీలిస్తే గతంలో వాహనదారులు రిజిస్ట్రేషన్ కోసం ఒక ఏఆర్ (ఆటో) కు రూ.900, ఎల్ ఎంవీకి రూ.1,100, రూ.1,200, రూ.1,300, మోటార్ క్యాబ్ కు రూ.1300, మ్యాక్సీ క్యాబ్ కు రూ.1300, రూ.1700, ఆరు టైర్ల వాహనానికి రూ.1400, పది టైర్ల వాహనానికి రూ.1800, పన్నెండు టైర్ల లారీకి రూ.2000, పద్నాలుగు టైర్ల లారీకి రూ.2200, పదహారు టైర్ల లారీకి రూ.2400 చొప్పున ఏజెంట్లకు సమర్పించుకోవాల్సి వచ్చేదని సమాచారం. ఈ నెల ఒకటి నుంచి ఈ రేట్లు రూ.900 నుంచి రూ.1400, రూ.1100 నుంచి రూ.1800, రూ.1200 నుంచి రూ.2000, రూ.1300 నుంచి రూ.2200, రూ.1700 నుంచి రూ.3000, రూ.1400 నుంచి రూ.2400, రూ.1800 నుంచి రూ.3200, రూ.2000 నుంచి రూ.3600, రూ.2200 నుంచి రూ.4000, రూ.2400 నుంచి రూ.4400కు పెరిగాయని, ఆమ్దాని కోసం పెరిగిన ఈ రేట్ల ప్రకారం వాహనదారులు ఏజెంట్లకు డబ్బు ఇవ్వాల్సి వస్తున్నట్లు తెలిసింది. వాహనదారుల నుంచి వసూలు చేస్తున్న ఈ అమౌంట్ ఏజెంట్ల ద్వారా అధికారి అసిస్టెంట్ కు చేరుతుందని సమాచారం. ఏజెంట్ల నుంచి వచ్చిన తనకు అందిన ఫైల్స్ పై అధికారి అసిస్టెంట్ కోడ్ ప్రకారం పనులు జరిగిపోతున్నట్లు సమాచారం. రేపటి సంచికలో మరిన్ని వివరాలు.



# హెచ్ఎంపై దాడి హేయమైన చర్య

అక్షరదర్బార్, భీమదేవరపల్లి: విధి నిర్వహణలో ఉన్న ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేయడం హేయమైన చర్య అని మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. తుక్కుగూడ జిల్లా పరిషత్ పాఠశా లలో విధి నిర్వహణలో ఉన్న ప్రధానోపాధ్యాయుడు రాములుపై దుండగులు దాడికి పాల్పడడంపై ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. దాడి జరిగి నెల రోజులు గడుస్తున్న ఇప్పటివరకు దుండగులను అరెస్టు చేయకపోవడం సమంజసం కాదని చట్టపరమైన చర్యలు తీసుకొని వారికి శిక్ష విధించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, అశోక్ కుమార్, స్రవంతి, షా హన, విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఐ ఎంఎల్ నేత మల్లేష్

# సహజ వనరుల దోపిడీని అరికట్టాలి

## సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మల్లేష్

అక్షరదర్బార్, టేకుమట్ల; టేకుమట్ల, చిట్యాల మండలాల్లో సహజ వనరుల దోపిడీని అరికట్టాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేకుమట్ల మండలం కలికోట పల్లి శివారు, చిట్యాల మండలం కల్వపల్లి మానేరు వాగుల నుంచి నిరంతరం రాత్రనక పగలనక ఇసుక దోపిడి జరుగుతుందని, గత ప్రభుత్వంలో లారీల ద్వారా అక్రమ ఇసుక రవాణా జరిగేదని, ప్రస్తుత ప్రభుత్వంలో ట్రాక్టర్ల ద్వారా నిరంతరం ఇసుక అక్రమ రవాణా చేస్తూ కొంత మంది నాయకులు ఆ ఇసుకను పట్టణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వాలు మారినంత మాత్రాన సహజ వనరుల దోపిడి ఆగడం లేదని, గతంలో లారీల ద్వారా ఇప్పుడు ట్రాక్టర్ ల ద్వారా తరలించడమేనని ఎద్దేవ చేశారు. ఈ అక్రమ రవాణా ఇదేవిధంగా కొనసాగితే రానున్న రోజుల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయి ప్రజలకు తాగు, సాగు నీరు దొరకక చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఎదురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చలివాగు పరివాహక ప్రాంతాల్లో బోర్లు ఎండిపోయి పంటలు పండే పరిస్థితి లేదన్నారు. ఇంత అక్రమ దందా కొనసాగుతున్నా మైనింగ్, రెవెన్యూ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఈ అక్రమ ఇసుక దందాను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు ఆకునూరి జగన్, గంధం రాజశంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా..

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

అక్షరదర్బార్, హనుమకొండ : హన్మకొండ జిల్లాకు విచ్చేసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను రాంనగర్లో టీఎన్జీవో హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్జీవో నేతలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈసందర్భంగా మల్లన్న మాట్లాడుతూ.. ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని, ఉద్యోగులకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.



# అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

## కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

అక్షర దర్బార్, కాటారం :ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి సూచించారు.సోమవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కాటారం పోలీస్ స్టేషన్ లో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రోడ్డు భద్రత లో ఆటో డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధి విధానాలను వారికి డీఎస్పీ తెలియచేసారు.పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులను ఎక్కించవద్దని,డ్రైవర్లు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలను వాహనాల వెంట ఉంచుకోవాలని పేర్కొన్నారు.ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలను నడపొద్దని పోలీసులకు వాహన తనిఖీలలో సహకరించాలని అన్నారు.ప్రయాణికుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సెంటర్లలో అడ్డదిడ్డంగా ఆటోలను పార్క్ చేయొద్దన్నారు.అనంతరం కాటారం పోలీస్ స్టేషన్ నుండీ మెయిన్ సెంటర్ వరకు ఆటో ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో కాటారం ఎస్సై మ్యాక అభినవ్, శిక్షణ ఎస్ఐ హేమలత,సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి



# అబాకస్ పోటీల్లో విద్యార్థిని లాస్య ప్రతిభ

అక్షర దర్బార్,తొర్రూరు : అబాకస్ పోటీల్లో పట్టణం లోని సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థిని ప్రతిభ కనబరిచింది. విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో తాజాగా కాజీపేట బిషప్ బెరట్టా హైస్కూల్లో నిర్వహించిన అబాకస్ టాలెంట్ పోటీల్లో పాల్గొన్న సిద్ధార్థ హైస్కూల్ 4వ తరగతి విద్యార్థిని సూదగోని లాస్య ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్ సత్కరించారు. పాఠశాల చైర్మన్ ముత్తినేని సోమేశ్వర రావు అభినందించారు.

# గ్రామసభలకు ఏర్పాట్లు చేయాలి

**భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ**



అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఈనెల 21 నుండి నిర్వహించనున్న గ్రామసభలకు అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం టేకుమట్ల మండలంలోని ఆశిరెడ్డిపల్లి, పంగిడిపల్లి గ్రామ పంచాయతీల్లో గ్రామసభల ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేయనున్న సందర్భంగా ఈ నెల 16 నుండి 20 వరకు రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో వ్యవసాయ యోగ్యమైన, వ్యవసాయం చేయని భూముల సమగ్ర సమాచారం సేకరణ చేశారని తెలిపారు. నూతన రేషన్ కార్డులకు గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరించాలని తెలిపారు. గ్రామసభల నిర్వహణలో పక్కాగా మినిట్స్ నమోదు చేయాలని ఆదేశించారు. అంతకుముందు రాఘవరెడ్డిపేటలో వంగా మల్లయ్య ఇంటి వద్ద జరుగుతున్న విచారణ ప్రక్రియను తనిఖీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, వ్యవసాయ అధికారి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణానికి సేకరించనున్న ప్రాంతాన్ని పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# యూటర్న్‌ను 30 ఫీట్లకు పెంచాలి

- **బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్**



కమిషనర్ కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

అక్షర దర్బార్, పరకాల : వెల్లంపల్లి రోడ్డులో దామెర చెరువు వద్ద వున్న యూటర్న్ చిన్నగా ఉండి తరుచూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆ యూటర్న్ ను 30 ఫీట్లకు పెంచాలని పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మకు బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు గాజులు నిరంజన్ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఓబిసి జిల్లా అధ్యక్షులు పరకాల కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి, నాయకులు ఆర్పి జయంత్ లాల్, మార్త బిక్షపతి, సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, వెనిశెట్టి శారద, దామ సతీష్, వీర్ల సమ్మయ్య, మెంతుల సురేష్, ముత్యాల దేవేందర్, గాజుల రంజిత్, ఆకుల శ్రీధర్, సంఘ నరేష్, కానుగుల గోపీనాథ్, ఆర్పీ సంగీత, కంటాత్మకూర్ మాజీ సర్పంచ్ శివకుమార్ సుంకరి సత్యనారాయణ, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలని కలిసిన ఎమ్మెల్యే దొంతి



అక్షర దర్బార్, నర్సంపేట : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం సెక్రటేరియట్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. నర్సంపేట ప్రాంత అభివృద్ధిపై చర్చించి నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలు, విషయాలపై మంత్రి తుమ్మల దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నర్సంపేట ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా చూడాలి..

- **రేపటి నుండి గ్రామసభలు..**
- **మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ**



అక్షర దర్బార్, పరకాల : పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను ప్రజలకు అందేలా చూడాలని పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు. వారు మాట్లాడుతూ రేపటి నుండి 24 వ తారీకు వరకు పరకాల మున్సిపల్ పరిధి లోని 22 వార్డులకు 4 చోట్ల ప్రజా పాలన గ్రామసభలు ఉంటాయని, ఈ గ్రామ సభలో ప్రజా పాలన ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులలో ఇదివరకు లిస్టులో పేర్లు లేనట్లయితే ఈ గ్రామ సభలో అర్హులైన వారు అందరూ మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పాల్గొని ఈ పథకాలను ప్రజలకు అందేలా చూడాలని కోరారు.

# మృతురాలి కుటుంబానికి రాణా ప్రతాప్ రెడ్డి పరామర్శ



అక్షర దర్బార్,నర్సంపేట : నర్సంపేట పట్టణానికి చెందిన బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ తల్లి నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందగా నర్సమ్మ పార్థివ దేహానికి రాణా ప్రతాప్ రెడ్డి పూల మాల వేసి నివాళులర్పించి , వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీజేపీ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపెల్లి నర్సింహరాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గండిగి మహేందర్ రెడ్డి, st మోర్చ జిల్లా అధ్యక్షులు బానోత్ వీరన్న, జిల్లా నాయకులు కోంపెల్లి రాజు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, యువ మోర్చ నాయకులు కొంకిస విఘ్నేష్ గౌడ్, జూలూరి మనీష్ గౌడ్, నర్సంపేట పట్టణ నాయకులు వేల్పుల విక్రమ్, ఠాకూర్ శివ సింగ్, వాళ్లజీ నరేందర్, ఠాకూర్ విజయ్ సింగ్, సామల ప్రవీణ్, చిలువేరు అన్వేష్ ఉన్నారు.



మిర్చిపంటను పరిశీలిస్తున్న నాగూర్ల వెంకటేశ్వర్లు

# మిర్చిలో కొత్త వంగడాలను ఎంచుకోవాలి

**వజ్రం 2244 ప్రదర్శన క్షేత్రాన్ని పరిశీలించిన నాగుర్ల**

అక్షర దర్బార్, పరకాల : మారుతున్న కాలానికి అనుకూలంగా మిర్చి కొత్త వంగడాలను ఎంచుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఆయన గోరుకొత్తపల్లి మండలం జగ్గయ్య పేట గ్రామానికి చెందిన తనుగుల రమేష్ సాగు చేసిన విమల్ సీడ్స్ వజ్రం 2244 మిర్చి పంట క్షేత్రాన్ని సందర్శించారు. ప్రస్తుతం మిర్చి పంటలో తెగుళ్లను తట్టుకొని పెద్ద మొత్తంలో అధిక దిగుబడి సాధించవచ్చని అన్నారు. రైతులు నాణ్యమైన వంగడాలు వాడినట్లయితే అధిక దిగుబడి సాధించవచ్చని అన్నారు. కార్యక్రమంలో విమల్ సీడ్స్ మేనేజర్ అమ్మి రెడ్డి రాజు, విమల్ సీడ్స్ డిస్ట్రిబ్యూటర్, మణికంఠ ట్రేడర్స్ శ్రీ రాం రవీందర్, విమల్ సీడ్స్ ఎండిఓ లు కొడారి రాజు, నాగుర్ల విక్రమ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మల్హర్ మండల అధ్యక్షుడిగా బండ శ్రీకాంత్ పటేల్



అక్షర దర్బార్, మల్హర్ : మండలంలోని పెద్ద తుండ్ల గ్రామానికి చెందిన బండ శ్రీకాంత్ పటేల్ బీజేపీ మల్హర్ మండల అధ్యక్షుడిగా నియామకమయ్యారు. కాగా, తన నియామకానికి సహరించిన బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్ రావు, రాష్ట్ర నాయకులు చల్లా నారయణ రెడ్డి, జిల్లా రిటర్నింగ్ అధికారులు అయ్యన్న గారి భూమన్న, మండల రిటర్నింగ్ అధికారి బొమ్మన భాస్కర్ రెడ్డికి శ్రీకాంత్ పటేల్ ధన్యవాదాలు తెలిపారు.

# తొర్రూరు సీఐగా గణేష్



అక్షర దర్బార్,తొర్రూరు : తొర్రూరు నూతన సీఐగా తౌటం గణేష్ నియమితులయ్యారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐగా బాధ్యతలు చేపట్టారు. 2009 బ్యాచ్ కి చెందిన గణేష్ గతంలో ఇంటెలిజెన్స్, మట్టెవాడ, ఆత్మకూరు సీఐగా పనిచేశారు. ఇక్కడ సీఐగా పనిచేసిన జగదీష్ ఏసీబీ దాడిలో పట్టుబడి సస్పెన్షన్ కు గురైన విషయం విధితమే. ఈ సందర్భంగా సీఐ గణేష్ మాట్లాడుతూ.. తొర్రూరు మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడతానని, డ్రగ్స్ నియంత్రణకు, నేరాలను అదుపులో ఉంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.

సోమవారం
20.01.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక



# సింగరేణి క్వార్టర్లపై యాజమాన్యం ఫోకస్

- క్వార్టర్లను అద్దెకిస్తున్న ఉద్యోగులపై ఆరా!
- ప్రత్యేక బృందం ఏర్పాటు చేయాలని యజమాన్యం నిర్ణయం
- అద్దెకిచ్చిన ముగ్గురు సింగరేణి ఉద్యోగులకు నోటీసులు
- బదిలీ అయి మూడు నెలలైనా ఖాళీ చేయని ఓ జీఎం
- సింగరేణి అతిథి గృహంలో ఉంటున్న ప్రస్తుత జీఎం

## అక్షర దర్బార్ ఎఫెక్ట్

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సింగరేణి సంస్థ నిబంధనలకు విరుద్ధంగా సంస్థ ఉద్యోగులకు కేటాయించిన క్వార్టర్లను కొందరు ఉద్యోగులు భూపాలపల్లి ఏరియా నుండి బదిలీ నెలలు సంవత్సరం గడుస్తున్నా ఖాళీ చేయకుండా ఏం చక్కగా అద్దెకిస్తున్న అంశాన్ని సింగరేణి అధికారులు సీరియస్ గానే తీసుకున్నారు. సింగరేణి ఉద్యోగులు పలువురు ఇతర ఏరియాలకు బదిలీ అయినప్పటికీ భూపాలపల్లి ఏరియాలో క్వార్టర్లను ఖాళీ చేయకుండా అద్దెకివ్వడంతో స్థానికంగా నివాస వసతి లేక కార్మికులు పడుతున్న ఇబ్బంది విషయమై ఈనెల 17న అక్షర దర్బార్ పత్రికలో """వదల బొమ్మాళీ వదలా" శీర్షికతో కథనము వచ్చిన విషయం విదితేమే. ఈ కథనానికి భూపాలపల్లి ఏరియా సింగరేణి ఉన్నతాధికారులు స్పందించారు. అద్దెకిచ్చిన ముగ్గురు సింగరేణి ఉద్యోగులకు నోటీసులు అందించారు. ఒక్కొక్కరికి నెలకు ఒక్కంటికి రూ 1500 పీనల్ రెంట్ కట్ చేయనున్నట్లు ఆ నోటీసులో పొందుపరిచినట్లు భూపాలపల్లి ఏరియా సింగరేణి అధికార ప్రతినిధి మారుతి తెలిపారు. ఇది ఇలా ఉండగా భూపాలపల్లి ఏరియాలో సుమారుగా నూటికి 30 మంది ఉద్యోగులు సంస్థ క్వార్టర్లను అద్దెకిచ్చినట్లు సింగరేణి అధికారులు అంచనాకు వచ్చినట్లు సమాచారం. ఒక్కొక్క బ్లాక్ లో 14 క్వార్టర్లు ఉంటాయి. ప్రతి బ్లాక్ లో రెండు నుండి ఆరు వరకు క్వార్టర్లను సింగరేణి ఉద్యోగులు అద్దెకిచ్చినట్లు తెలుస్తున్నది. ఉదాహరణకు భూపాలపల్లి ఏరియాలోని మిలీనియం క్వార్టర్స్ సముదాయంలో 42వ బ్లాక్ లో ఐదు క్వార్టర్లు, 49 వ బ్లాక్ లో రెండు క్వార్టర్లను సింగరేణి ఉద్యోగులు అద్దెకిచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. కాగా, ఉద్యోగులు అద్దెకిచ్చిన క్వార్టర్స్ ను గుర్తించడానికి ఉన్నతాధికారులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.

### బదిలీ అయి మూడు నెలలైనా క్వార్టర్ ఖాళీ చేయని జీఎం

సింగరేణి గెస్ట్ హౌస్ లో ఉంటున్న ప్రస్తుత జిఎం ఓ రాష్ట్ర మంత్రి ఆశీస్సులతో భూపాలపల్లి ఏరియాకు కొంత కాలం క్రితం జీఎంగా వచ్చిన అధికారి కొంతకాలం పనిచేస్తున్న క్రమంలో అధికారిపై అవినీతి ఆరోపణలు రావడంతో భూపాలపల్లి ఏరియా నుండి సదరు జీఎంను సింగరేణి ఉన్నతాధికారులు కార్పొరేట్ కు బదిలీ చేసిన విషయము విదితేమే. సదరు అధికారి భూపాలపల్లి ఏరియా నుండి బదిలీ అయి మూడు నెలలు గడుస్తున్నప్పటికీ భూపాలపల్లి ఏరియాలో తమకు కేటాయించిన సంస్థ క్వార్టర్ ను ఇప్పటికి కూడా ఖాళీ చేయలేదు. బదిలీ అయిన జీఎం స్థానంలో భూపాలపల్లి ఏరియా కు వచ్చిన జీఎం చేసేదేమీ లేక భూపాలపల్లి లో సింగరేణి అతిథి గృహంలో నివాసం ఉంటున్నాడు. బదిలీ అయిన సదరు జీఎంకు ఓ రాష్ట్ర మంత్రి అండదండలు ఉన్నట్లు సమాచారం. సింగరేణి ఉన్నతాధికారులు కూడా భూపాలపల్లి ఏరియాలో సంస్థ క్వార్టర్ ను ఖాళీ చేయాలని గట్టిగా చెప్పలేకపోతున్నట్లు సమాచారం. నా పదవి విరమణ కాలము కొద్ది నెలలే ఉన్నందున అప్పటివరకు నేను భూపాలపల్లి ఏరియాలో ఉన్న సంస్థ క్వార్టర్ ను ఖాళీ చేసే ప్రసక్తే లేదని సదరు అధికారి తెగేసి చెప్తున్నట్లు సమాచారం.



# మృతురాలి కుటుంబానికి రంజిత్ రెడ్డి పరామర్శ

అక్షర దర్బార్, నెక్కొండ : పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామానికి చెందిన వరంగల్ జిల్లా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు అత్తమ్మ అనారోగ్యంతో మృతిచెందగా, టీపీసీసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, చల్ల శ్రీపాల్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి చల్ల పాపిరెడ్డి NSUI శ్రీకాంత్ తదితరులు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# 21న డయల్ యువర్ డీఎం



అక్షర దర్బార్, హనుమకొండ: డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని ఈనెల 21న మంగళవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు హనుమకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ తెలిపారు. తమ డిపో పరిధిలోని జమ్మికుంట, వేలేరు, ఐనవోలు, పర్వతగిరి, సంగెం ,ఖిలావరంగల్, హనుమకొండ, హసన్ పర్తి, కమలాపూర్, వరంగల్ మండలాల ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ సౌకర్యం కోసం డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 9959226049కు ఫోన్ చేసి తమ విలువైన సూచనలను, సలహాలను అందించాలని డీఎం భూక్యా ధరంసింగ్ కోరారు.

# టీబీజీకేఎస్ భూపాలపల్లి బ్రాంచి కమిటీ కార్యదర్శిగా కుమార్



అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ కార్యదర్శిగా భాషనపల్లి కుమార్ ను నియమించినట్లు కేంద్ర కమిటీ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి ప్రకటించారు. కాగా, తన నియామకానికి సహకరించిన కేంద్ర కమిటీ, బ్రాంచ్ కమిటీ నాయకులకు ఈ సందర్భంగా కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# నిరుపేదలకు అండగా నిలవాలి

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు పెదగాని సోమయ్య

అక్షర దర్బార్,తొర్రూరు : పేదలకు ప్రతి ఒక్కరూ అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ నాయకులు, తొర్రూరు మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య కోరారు. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డుకు చెందిన నడిగడ్డ లక్ష్మణ్ ఇటీవల మృతి చెందారు. మృతుడి కూతురు ఉమకు సోమవారం 50 కేజీల బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు జంజీరాల మనోహర్, అలువాల సోమయ్య, స్థానికులు ముత్తయ్య, రవి, సంపత్, అనిల్, శ్రీను, సదానందం, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# అర్హులకే సంక్షేమ పథకాలు

### హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య

అక్షర దర్బార్, శాయంపేట : అర్హులకే సంక్షేమ పథకాలు అందుతాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సోమవారం శాయంపేట, పత్తిపాకలో జరుగుతున్న సర్వేను పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అన్నారు. ఈనెల 21 నుంచి 24 వరకు నిర్వహించనున్న గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరించడం తోపాటు ప్రజా పాలనలో వచ్చిన వాటిని సైతం పరిశీలించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఆమె వెంట డిపిఓ రమాకాంత్, డి డబ్ల్యు ఓ జయంతి, ఆర్డిఓ నారాయణ, తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో ఫణి చంద్ర, ఏవో గంగాజమున, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

- విద్యార్థులు ఉత్తమంగా రాణించేలా తీర్చిదిద్దాలి

పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు.



సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

సోమవారం శాయంపేట మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేజీబీవీ నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. స్టోర్ రూమును పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కేజీబీవీలో వసతి సదుపాయాలతో పాటు చదువుల గురించి కలెక్టర్ విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కె.నారాయణ, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, తహసీల్దార్ సత్యనారాయణ, స్పెషలాఫీసర్ మాధవి పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను అర్హులకు అందించాలి

### కలెక్టర్ కు విన్నవించిన దళిత సంఘాల నేతలు



అక్షర దర్బార్,శాయంపేట : అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని దళిత సంఘాల నాయకులు హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను కోరారు. మండలంలోని అన్ని గ్రామాలలో చేస్తున్న సర్వే ఆధారంగా నిరుపేద కుటుంబాలను గుర్తించి లబ్ధి చేకూరేలా కృషి చేయాలని కలెక్టర్ కు వారు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, దళిత సంఘం మండల అధ్యక్షుడు మారపల్లి సుధాకర్, మారపేల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.




## రేగులగూడెంలో

# అక్రమ నిర్మాణాల లొల్లి

- ఆఫీసర్స్ వర్సెస్ అక్రమ నిర్మాణదారులు
- అధికారులే కట్టుకోమని.. తీరా అడ్డుకుంటున్న వైనం
- అధికారుల తీరుపై ఆరోపణలు
- వారికి అల"వాటే"నంటున్న ప్రజలు
- మండలంలో జోరుగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు

అక్షర దర్బార్,కాటారం : కాటారం మండలంలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి.ప్రభుత్వ భూమి వ్యక్తిగత భూములు అనే తేడాలేకుండా అక్రమార్కులు తమదైన స్టైల్ లో అక్రమనిర్మాణాలు చేపడుతూ మాకెవ్వరూ అడ్డంటూ కాలర్ ఎగరేస్తున్నారు.ఇదేంటని ఎవరైనా ప్రశ్నించారో వారిపై దౌర్జన్యాలకు దిగుతూ మాకెవ్వరూ అడ్డంటూ ఓపెన్ ఛాలెంజ్ విసురుతున్నారు.ఇందుకోసం కొందరు వైట్ కాలర్స్ తో పాటు ఓ ప్రైవేట్ బ్యాచ్ను ఏర్పాటుచేసుకుని దర్జాగా అక్రమ నిర్మాణ దగాకోరుకు పాల్పడున్నట్లుగా అంతటా కోడై కూస్తున్న మాట వాస్తవమే.ఇంతలా అక్రమ నిర్మాణాల వ్యవహారం జరుగుతుండగా పట్టించుకోవాల్సిన అధికారుల్లోని కొందరు వ్యక్తులు వారికి వంత పాడుతున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి.కాటారం మండలకేంద్రంతో పాటు చింతకాని క్రాస్,రేగులగూడెం గ్రామాల్లో పెద్ద మొత్తంలో అక్రమ కట్టడాలు యథేచ్ఛగా కొనసాగుతుండగా వారిచ్చే మామూళ్ల మత్తు నుండి కొందరు అధికారులు తేరుకోలేకపోతున్నారని ఆయా సమీప ఇండ్ల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఈ వ్యవహారాన్ని ఛాలెంజ్ గా తీసుకున్న కాటారం ఎంపీవో వీరస్వామి అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంటుండగా మాకం దరికి  పైనుండీ అండదండలున్నాయంటూ బెదిరింపులకు దిగుతున్నట్లుగా సమాచారం.

### కట్టుకోమని అడ్డుకుంటున్నారు

కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామంలో సంబంధిత రెవెన్యూ,పంచాయతీ అధికారుల తీరు విస్మయానికి గురిచేస్తున్నది.అది వివాదస్పదమైన స్థలంగా నిర్ధారించుకున్నప్పుడూ మొదటిదశలోనే అడ్డుకోవాల్సిన అధికారులు కాస్తా పిల్లర్స్,స్లాబ్ నిర్మాణాలు అయ్యేవరకు వేచిచూసి ఇది అక్రమ నిర్మాణ నిర్మాణమంటూ అడ్డుకోవడంలో ఆంతర్యమేమిటో అర్థంకావట్లేదు.రేగులగూడెం పరిధిలో ఏడాదికాలంలోనే 30 వరకు అక్రమ నిర్మాణ పనులు జరుగ్గా అప్పుడూ ఈ నిబంధనలు ఏమయ్యాయని వారు ఇండ్ల నిర్మాణాలు చేపట్టగా లేనిది మేం కట్టుకుంటేనే వచ్చిందా అంటూ కొందరు స్థానిక ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు.అయితే ఆ ప్రాంతంలో ఇండ్లు కట్టుకోవాలనుకుంటున్న వ్యక్తులు ముందుగానే సంబంధిత అధికారులకు అన్ని సౌకర్యాలను సమకూర్చి నిర్మాణ పనులకు పూనుకుంటారని కాకపోతే ఎవరైనా ప్రశ్నిస్తే అడ్డుకుంటున్నట్లుగా ఆదరబాదర చేస్తారని అక్కడి ప్రజలు చర్చించుకుంటున్నారు.

### అధికారులకు అల"వాటే "

గంగారం ఎక్రోస్డు అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాల వ్యవహారంపై అక్కడ పనిచేసే సంబంధిత అధికారులకు అల'వాటే'ననిపలువురు ఆరోపిస్తున్నారు.ఎక్కడ ఏం నిర్మాణం జరుగుతుందో కనీసమైన తెలియకుండా యథేచ్ఛగా నిర్మాణాలు జరుగుతాయా అంటూ ప్రశ్నిస్తున్నారు.  ప్రతీ అక్రమ నిర్మాణంపై ఒక్కో శాఖ అధికారికి ఒక్కో రేట్ ఉంటుందని అదంతా బహిరంగ రహస్యమేనని బాహాటంగానే ప్రజలు విమర్శిస్తున్నారు.కాకపోతే ఉన్నతస్థాయి అధికారో లేక మీడియానో ప్రశ్నిస్తే మాత్రం మాకేం తెలియదని పోలిస్ స్టేషన్,రెవెన్యూ అధికారికి కంప్లైంట్ చేశామని చెబుతూ కాలం వెళ్లదీస్తూ ముందుకుసాగుతున్నట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి.కాగా గత రెండు రోజులుగా గంగారం ఎక్స్ రోడ్డు వద్ద చేపడుతున్న నిర్మాణాల విషయంలో స్పందించిన ఎంపీవో వీరస్వామి అక్కడ జరిగే నిర్మాణాల వద్దకు వెళ్లి నిర్మాణ సామాగ్రిని గ్రామపంచాయతీకి తరలించడంతో పాటు ఫ్లెక్సీలు ఏర్పాటుచేసి మరీ హెచ్చరించినప్పటికీ అక్కడ నిర్మాణాదారులు మాత్రం అవేం తమకు పట్టవని బేఖాతరు చేస్తూ నిర్మాణాలు చేపడుతుండడం గమనార్హం. దీనిపై ఎంపీవో వీరస్వామిని వివరణ కోరగా అక్రమ ఇండ్ల నిర్మాణాల విషయం లో కాంప్రమైజ్  ఉండదని భూమికి సంబంధించి డాక్యుమెంట్స్ పొందుపర్చాలని అన్నీ సక్రమంగా ఉంటే మేమే అనుమతులు ఇస్తామని వెల్లడించారు.




# రేపటి నుంచి గ్రామసభలు

### భీమదేవరపల్లి ఎంపీడీఓ ఎన్.వీరేశం

అక్షరదర్బార్, భీమదేవరపల్లి : మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహిస్తామని ఎంపీడీఓ ఎన్. వీరేశం ఒక ప్రకటనలో తెలిపారు. 21న భీమదేవరపల్లి, బొల్లోనిపల్లి, గాంధీనగర్, కొప్పూర్, కొత్తకొండ, రామ్ నగర్, రసూల్ పల్లి,22న చంటయ్య పల్లి, ధర్మారం,గట్ల నర్సింగాపూర్ ,కొత్తపల్లి,మాణిక్య పూర్, ముల్కనూర్, రంగయ్యపల్లి, కొత్తపల్లి(సాయినగర్),23 న మల్లారం, ముస్తఫా పూర్, ముత్తారం, రత్నగిరి,వంగర, వీర్లగడ్డ తండా,విశ్వనాథ కాలనీ,24 న ఎర్రబెల్లి, గొల్లపల్లి గ్రామాల్లో సభలు ఉంటాయని చెప్పారు.


చెక్కును అందజేస్తున్న కాంగ్రెస్ నేత బుచ్చిరెడ్డి

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

అక్షర దర్బార్,శాయంపేట : సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును లబ్ధిదారునికి కొప్పుల గ్రామ శాఖ అధ్యక్షుడు అడిదల బుచ్చిరెడ్డి అందజేశారు. సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంగల తిరుపతిరెడ్డి, గుండా ప్రవీణ్, అలువాల భాస్కర్, కళ్లెపు వంశీ పాల్గొన్నారు.

# శృంగేరి పీఠాధిపతులకు ఆహ్వానం

అక్షర దర్బార్,కాటారం : కాళేశ్వరం దేవస్థానంలో ఫిబ్రవరి 7 నుండి 9 వరకు కుంభాభిషేకంతో పాటు, మే నెల 15 నుండి 26 వరకు జరగబోయే సరస్వతీ పుష్కరాలకు రావాలని శృంగేరి పీఠాధిపతులను ఆహ్వానించారు. ఈ మేరకు కాళేశ్వరాలయం తరపున అధికారులు,అర్చకులు కర్ణాటక రాష్ట్రం బళ్లారిలోని శృంగేరి మఠానికి వెళ్లి ఆలయ సాంప్రదాయ ప్రకారం శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వామి వారిని కలిసి ఆహ్వానాన్ని అందజేశారు. కార్యక్రమంలో దేవాదాయ రీజనల్ జాయింట్ కమీషనర్ రామకృష్ణ రావు,ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎండపల్లి మారుతి,సూపరింటెంట్ బుర్రి శ్రీనివాస్,ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ, వేద పారాయణ దారు పరిమి హరి సుబ్రహ్మణ్య శర్మ తదితరులు పాల్గొన్నారు.


మఠాధిపతికి చిత్రపటాన్ని అందిస్తున్న ఆలయ అధికారులు

# ఆ వైన్స్ షాపులను మూసివేయాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హన్మకొండ కలెక్టర్ కు వినతి

అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండల కేంద్రంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ వైన్స్ ,కొప్పుల  గ్రామంలో ఉన్న శ్రీ సాయి వైన్స్ లను వెంటనే తొలగించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద  శ్రీకాంత్ అన్నారు. హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం మంద శ్రీకాంత్ మాట్లాడుతూ చట్ట ప్రకారం ప్రభుత్వ నియమ నిబంధనలు  పాటించకుండా పబ్లిక్ ఏరియాలో రహదారికి ఆనుకొని వైన్స్ షాపులు ఇష్టారాజ్యంగా కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. నడి రోడ్డుపై వాహనాలు నిలిపి త్రాగుతూ ప్రజలు,విద్యార్థులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వైన్స్ షాపులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్నారని అన్నారు. గ్రామాల్లో ఉండే యువత విద్యార్థులు  త్రాగుడుకి  బానిసలై కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పబ్లిక్ ఏరియాలో ఉన్న వైన్ షాప్ లను వెంటనే తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



## ఓడిసిఎంఎస్ డైరెక్టర్ గా

# నల్లెల్ల లింగమూర్తి

### సన్మానించిన టిఎస్ సిఏబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు

అక్షర దర్బార్, పరకాల : వరంగల్ జిల్లా సహకార బ్యాంకు సర్వసభ్య సమావేశం హన్మకొండలోని ప్రధాన కార్యాలయంలో టి ఎస్ సి ఏ బి ఛైర్మన్ మార్నేని రవిందర్ రావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇటివల ఓ డి సి ఎం ఎస్ జిల్లా డైరెక్టర్ ఎన్నికైన మాదారం పి ఏ సి ఎస్ ఛైర్మన్ నల్లేల్ల అంగమూర్తిని టి ఎస్ సి ఏ బి ఛైర్మన్ మార్నేని రవిందర్ రావు శాలువాతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో డిసీసీహెచ్ డైరెక్టర్లు. వివిద సంఘుల ఛైర్మన్లు పాల్గొని నల్లెల్ల లింగమూర్తికి శుభాకాంక్షలు తెలిపారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక




- ఆర్టీసీ బస్సుల్లో వరుస చోరీలు
- మహిళల నుంచి బంగారు ఆభరణాలు అపహరణ
- సులువుగా డబ్బు సంపాదించేందుకు అడ్డదారి
- హన్మకొండ పీఎస్ పరిధిలో కేసులు
- దొంగిలించిన సొత్తు అమ్మే క్రమంలో పట్టుబడిన వైనం
- భార్యభర్తలను అరెస్టుచేసిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి

# కేలాడీ దంపతుల అరెస్టు

అక్షరదర్బార్, హన్మకొండ: ఆర్టీసీ బస్సు ప్రయాణికులే లక్ష్యంగా చోరీలకు పాల్పడతున్న భార్యాభర్తలను హనుమకొండ పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి సుమారు రూ. 8 లక్షల 50 వేల విలువల గల 100 గ్రాముల 5 మిల్లీ గ్రాముల బంగారు అభరణాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన దంపతులది ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటారం గ్రామం. ప్రస్తుతం హనుమకొండ కుమార్‌పల్లిలో నివాసం ఉంటున్న చెల్ల స్వప్న (27), మద్దూరి సత్యనారయణ (38)గా గుర్తించారు. ఈ అరెస్టుకు సంబంధించి హనుమకొండ ఏసీపీ వివరాలను వెల్లడించారు. దంపతుల్లో భర్త సత్యనారాయణ కుల వృత్తి చేసుకుని జీవిస్తుండగా, భార్య స్వప్న దివ్యాంగురాలు కావడంతో ఇంటి వద్ద వుండేది. సత్యనారాయణకు వచ్చే అదాయం సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలన్నారు. ఇందు కోసం ఈ కీలాడీ దంపతులు ఆర్టీసీ బస్సులో ప్రయాణికులే లక్ష్యంగా చోరీలకు సిద్దపడ్డారు. ఇందులో భాగంగా నిందితులు మొదటగా గత సంవత్సరం హనుమకొండ బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సు ఎక్కుతున్న మహిళ, వృద్దురాలి మెడలోని బంగారు పుస్తెలతాడును నిందితురాలు స్వప్న చోరీ చేసి భర్తకు అందజేసింది. గత నెల డిసెంబర్ నెలలో మారోమారు హనుమకొండ బస్టాండ్‌లో ఒకే రోజు బస్సు ఎక్కే క్రమంలో ఇద్దరు మహిళలల మెడల్లో సైడు బ్యాగులో బంగారు అభరణాలను చోరీ చేశారు. చోరీ చేసిన సొత్తును నిందితులు తాము నివాసం వుంటున్న ఇంట్లోనే భద్రపర్చేవారు. వరుస చోరీలపై అప్రమత్తమైన హనుమకొండ పోలీసులు సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా సూచనల మేరకు హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు అందుబాటులో టెక్నాలజీని వినియోగించుకొని బస్టాండ్లలో చోరీకి పాల్పడుతున్న కీలాడీ దంపతులను గుర్తించారు. ఇందులో భాగంగా చోరీ సొత్తును విక్రయించి సొమ్ము చేసుకోవాలని నిందితులు హనుమకొండ టైలర్స్ స్ట్రీట్‌లో నడిచి వెళ్ళుతున్న సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు తారసపడటంతో అనమానంగా ఆపి తనిఖీ చేసి వారి వద్ద బంగారు నగలు గుర్తించారు. కీలాడీ దంపతులను అదుపులోకి తీసుకోని విచారించగా వీరు పాల్పడిన చోరీలను అంగీకరించారు.



మాట్లాడుతున్న మార్నేని రవీందర్ రావు

# రూ.2 వేల కోట్ల టర్నోవర్

- రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ రవీందర్ రావు వెల్లడి

అక్షరదర్బార్, హన్మకొండ: వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ టర్నోవర్ రూ. 893 కోట్ల నుండి 2000 కోట్ల మైలురాయి దాటిందని తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ రవీందర్‌రావు అన్నారు. వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో చైర్మన్ రవీందర్‌రావు అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... బ్యాంకు పరిపాలన నివేదిక, ఆర్థిక సంవత్సరం 2024-25 నకు జారీ చేయబడిన ఆడిట్ సర్టిఫికెట్, బ్యాంకు జమ, ఖర్చు, లాభనష్టాలు ఆస్తులు అప్పులు సభ ముందు ప్రవేశపెట్టామన్నారు. బ్యాంకు తన 32 శాఖల ద్వారా ఉమ్మడి జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార, చేనేత, సహకార, ఇతర సహకార సంఘాలలోని సభ్యులకు ఉచితంగా బ్యాంకులు సేవలు అందిస్తున్నాయన్నారు. కేవలం వ్యవసాయ రుణాలే కాక ఇతర వాణిజ్య బ్యాంకులకు ధీటుగా అన్ని రకాల రుణ సేవలు అందిస్తున్నామని, డిపాజిట్ల మీద ఇతర బ్యాంకుల కన్నా అత్యధిక వడ్డీలు చెల్లిస్తున్నామని తెలియజేశారు.

# కేఎఫ్ ఈజ్ బ్యాక్

- కింగ్ ఫిషర్ బీర్ల సరఫరా యధాతథం
- సర్కార్‌తో చర్చలు సఫలం
- వెల్లడించిన యునైటెడ్ బ్రేవరీస్ లిమిటెడ్




అక్షరదర్బార్, హన్మకొండ: మందుబాబులకు గుడ్ న్యూస్. రాష్ట్రంలో మళ్లీ కింగ్‌ఫిషర్ బీర్లు అందుబాటులోకి రాబోతున్నాయి. కింగ్‌ఫిషర్, హెన్‌కిన్ బీర్ల సరఫరాను పునరుద్ధరిస్తున్నట్లు తయారీ సంస్థ యునైటెడ్ బ్రేవరీస్ వెల్లడించింది. రాష్ట్ర ప్రభుత్వంతో చర్చల అనంతరం బీర్ల సరఫరాలపై సోమవారం తన నిర్ణయాన్ని ప్రకటించింది. తమ డిమాండ్లపై ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందని తెలపడంతో వినియోగదారులు, కార్మికులను దృష్టిలో ఉంచుకుని కంపెనీ వెనక్కి తగ్గినట్లు యునైటెడ్ బ్రేవరీస్ తెలిపింది. ప్రభుత్వ హామీతో బీర్ల సరఫరాను పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటించింది. ధరల పెంపు, బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకుంటుందని తెలిపింది.

## వేల గొంతులు-లక్ష డప్పులు

# సన్నాహక మహా ప్రదర్శన

- హన్మకొండలో భారీ ర్యాలీ
- వెయ్యి స్తంభాల గుడిలో మంద కృష్ణ పూజలు

అక్షరదర్బార్, హన్మకొండ: ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే వేల గొంతులు – లక్ష డప్పులు మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈమేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం హన్మకొండలో సన్నాహక మహా ప్రదర్శన చేపట్టారు. వెయ్యి స్తంభాల దేవాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు మాదిగలు, మాదిగ కవులు, కళాకారులు డప్పు వాయిద్యాలతో సకల జనుల సంఘీభావ ర్యాలీ చేపట్టారు.



పూజల్లో పాల్గొన్న మందక్రిష్ణ మాదిగ

ఈసందర్భంగా వేయి స్తంభాల గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేష్, కొండేటి శ్రీధర్, గాయకులు మిట్టపల్లి సురేందర్, ఏపూరి సోమన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ నల్లగొండ పర్యటన రద్దు

అక్షరదర్బార్, నల్లగొండ : రేపటి కేటీఆర్ నల్లగొండ పర్యటన రద్దు అయింది. కాంగ్రెస్ సర్కార్ రైతులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన రైతు మహాధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించారు. పోలీసుల నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు హైకోర్టును ఆశ్రయించారు. పోలీసుల అనుమతి విషయంలో ఇప్పుడే జోక్యం చేసుకోలేమని హైకోర్టు తెలిపింది. ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామసభల నేపథ్యంలో బందోబస్తు ఇవ్వలేమని.. 26 తర్వాత రద్దీ ప్రాంతంలో కాకుండా అనువైన ప్రాంతంలో సభ నిర్వహించుకునేందుకు అభ్యంతరం లేదనే వాదనలు విన్న హైకోర్టు బీఆర్ఎస్ నేతల లంచ్ మోషన్ పిటీషన్‌ను 27కు వాయిదా వేసింది.

# అర్ధరాత్రి సీపీ ఆకస్మిక తనిఖీలు

అక్షరదర్బార్, హన్మకొండ: శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం తెల్లవారుజామున నగరంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్‌తోపాటు పలు ఏటీఎం సెంటర్లను సందర్శించారు. ఈసందర్భంగా రైల్వే స్టేషన్, ఏటీఎం సెంటర్లలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే రాత్రి సమయాల్లో పోలీస్ సిబ్బంది పనితీరు గమనించేందుకు పోలీస్ కమిషనర్ హన్మకొండ పోలీస్ స్టేషన్ ను ఆదివారం రాత్రి తనిఖీ చేశారు. రాత్రి వేళ సిబ్బంది విధులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యం తగదని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి సీపీ సూచించారు.

# రేవంత్, చంద్రబాబు భేటీ..

- స్విట్జర్లాండ్ లో ఇద్దరు సీఎంల కలయిక
- జ్యూరిచ్ విమానాశ్రయంలో మాటామంతి
- దావోస్ సదస్సు తొలిరోజు పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి బృందం సమావేశం

అక్షరదర్బార్, న్యూఢిల్లీ: ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్ వెళ్లిన రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. జ్యూరిచ్ విమానాశ్రయంలో ఇద్దరు సీఎంలు కాసేపు భేటీ అయ్యారు. రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ పెట్టుబడులపై ముఖ్యమంత్రుల మధ్య చర్చ జరిగింది. ఇక దావోస్ సదస్సు తొలిరోజు పలువురు పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్‌బృందం సమావేశమైంది. తెలంగాణలో పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి విదేశీ పర్యటన ఉత్సాహంగా కొనసాగుతోంది.

